



అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కె.ప్రభాకర్‌రెడ్డి, వి.రాంభూపాల్, గౌస్‌దేశాయ్ , తదితరులు

'స్మార్ట్'గా బిగింపు..!



- ఇప్పటికే లక్షలకు పైగా మీటర్లు బిగింపు
- బెంబేలెత్తుతున్న వినియోగదారులు
- కొత్త మీటర్లతో పెరుగుతున్న విద్యుత్ బిల్లులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్మార్ట్ దోపిడీ మొదలైంది. విడతల వారీగా విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారు. దీంతో పలువురికి గతంలో కంటే ఎక్కువ బిల్లులు వస్తున్నాయి. బిల్లులను చూసి వినియోగదారులు షాక్ అవుతున్నారు. ప్రస్తుతానికి స్మార్ట్ మీటర్లకు పోస్ట్ పెయిడ్ విధానంలో బిల్లులు వసూలు చేస్తుండగా భవిష్యత్తులో ప్రీ పెయిడ్ విధానాన్ని తీసుకురానున్నారు. సెల్‌ఫోన్ మాదిరి రీఛార్జ్ చేయకుంటే ఇంటికి విద్యుత్ సరఫరా ఆగిపోతుంది. స్మార్ట్ మీటర్లు తమ పాలిట శాపంగా మారుబోతున్నాయని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు...

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 12.24 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఈ సర్వీసులన్నీ త్వరలో స్మార్ట్ మీటర్ల కిందకు రాబోతున్నాయి. స్మార్ట్ మీటర్లను అందించే వెసులు బాటును ఆదాని గ్రూప్ సంస్థకు ఇచ్చింది. విడతల వారీగా జిల్లాలో స్మార్ట్ మీటర్లను అమలు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. మొదటి విడతగా ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయగా రెండో విడతలో వ్యాపార సముదాయాలకు, పరిశ్రమలకు, వ్యవసాయ బోర్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించే ప్రక్రియను ప్రారంభించారు. ఇప్పటి వరకూ లక్షకు పైగా స్మార్ట్ మీటర్లను బిగించారు. ఆ తరువాత మూడో విడతగా గృహాలకు ఈ స్మార్ట్ మీటర్లను పెట్టనున్నారు. ప్రస్తుతానికి స్మార్ట్ మీటర్లకు పోస్ట్‌పెయిడ్ విధానంలోనే బిల్లులు వసూలు చేస్తున్నారు. కర్నూలు 45వ వార్డులో అజీముద్దీన్‌నగర్ నివాసంలో ఉంటున్న వెల్డింగ్‌షాపు యజమాని జెఎండి ఉస్మాన్‌బాషకు పాతమీటర్లు ఉన్నప్పుడు నెలకు రూ.3380 వచ్చేది. స్మార్ట్ మీటరు బిగించాక మొదటి బిల్లు రూ.30,758 వచ్చింది. కెపాసిటర్ వాడినందుకు వచ్చిందని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. ఇంతబిల్లు ఎలా కట్టాలి తగ్గించాలని వినయోగదారుడు ఉస్మాన్‌బాష అధికారులను కోరితే తగ్గించే అవకాశం లేదని, చెల్లించాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. ఇలా ఆయనతో పాటు పలువురికి స్మార్ట్ మీటర్లు పెట్టిన తరువాత విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయి. దీంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో స్మార్ట్ మీటరకు ప్రీపెయిడ్ విధానాన్ని అమలు చేయనున్నారు. నిత్యం వాడే సెల్ ఫోన్ లాగే స్మార్ట్ మీటర్లకు ముందుగానే రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. రీఛార్జ్ చేసుకోవడం మరిచిపోతే కరెంట్ దానికదే కట్ అయిపోతుంది. మళ్లీ రీఛార్జ్ చేసుకుంటేనే కరెంట్ వస్తుంది. ఈ తతంగాన్ని గ్రామీణ ప్రాంతాల్లో చేసుకోలేరనే వాదనలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి.

మీటర్ రీడర్లపై దెబ్బ

ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 2.50 లక్షల స్మార్ట్ మీటర్లు పెట్టాలని ప్రభుత్వం టార్గెట్ ఇచ్చినట్లు విద్యుత్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల మీటర్ రీడర్ల ఉద్యోగాలకు ప్రమాదం ఏర్పడనుంది. స్మార్ట్ మీటర్ల వల్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 527 మంది మీటర్ రీడర్లు ఉపాధి కోల్పోనున్నారు.

క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వ్యతిరేకతను తెలపండి : సిపిఎం

భారాలు పెంచే విద్యుత్ స్మార్ట్ మీటర్లను, ట్రూ అప్ ఛార్జీలను వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీలు పేర్కొన్నాయి. మొబైల్ ఫోన్‌లో ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వ్యతిరేకతను తెలియజేయాలని కోరాయి.

స్మార్ట్ మీటర్లు పెట్టకుండా అడ్డుకోండి

- డి.గౌస్ దేశాయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి.



రాష్ట్ర ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడం చాలా దుర్మార్గం. మూడు వేలు రావలసిన బిల్లు 30వేలు వచ్చిందంటే సామాన్య ప్రజలు ఎలా కట్టుకోవాలో చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలి. గతంలో బాదుడే బాదుడు అని చెప్పిన ఈ ముఖ్యమంత్రి ఇప్పుడు ఎందుకు స్మార్ట్ మీటర్లు తెచ్చి ప్రజలపైన భారం వేస్తున్నాడు. ప్రజలు కూడా దీన్ని గమనించాలి. ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికలు దాటిన తర్వాత ప్రజలపై భారాలు మోపే మాట మాట్లాడమంటేనే ఇలాంటి రాజకీయ నాయకులను రీకాల్ చేసే పద్ధతి రావాలి. ప్రజలు మేలుకోకపోతే తర్వాత బాధపడతారు. అందుకోసం స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి. స్మార్ట్ మీటర్లు పెట్టకుండా అడ్డుకోండి. బడా కంపెనీలు ఊడిగా చేయడం కోసమే ఈ ప్రభుత్వాలు ఉన్నాయి. సామాన్య ప్రజలకు వినియోగదారులకు మేలు చేసే ఒక్క కార్యక్రమం కూడా టిడిపి కూటమి ప్రభుత్వం చేయడం లేదు.

అల్లూరి స్ఫూర్తితో పోరాటం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, వి.రాంభూపాల్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పోరాట యోధులు, స్వాతంత్ర సమరయోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి, వి.రాంభూపాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం కర్నూలు కార్మిక కర్షకభవన్‌లో అల్లూరి సీతారామరాజు జయంతిని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్, కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అంజిబాబు, జి.రామకృష్ణ, ఎమ్‌డి.ఆనంద్‌బాబు, టి.రాముడు, తదితరులు సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా నలుమూల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

7న పోస్టల్ సేవలు బంద్

- పోస్టల్ సూపరిన్‌టెండెంట్ జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

అధునాతన డిజిటల్ ప్లాట్‌ఫారం అంతరాయం లేని సురక్షితమైన పరివర్తనను ప్రారంభించడానికి ఈనెల ఏడవ తేదీ ప్రణాళికబద్ధమైన డౌన్ టైం షెడ్యూల్ చేస్తున్నామని, అందులో భాగంగా కర్నూలు ప్రధాన తంతి తపాల కార్యాలయంతో పాటు 37 సబ్ పోస్ట్ ఆఫీస్‌లో 24 బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో ఎలాంటి లావాదేవీలు నిర్వహించబోమని జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ జి.జనార్దన్ రెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన ఛాంబర్‌లో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వ్యక్తం డిజిటల్ ఎక్సలెన్స్ జాతి నిర్మాణం దిశగా మా ప్రయాణంలో ఒక పెద్ద ముందడుగును సూచిస్తూ తదుపరితరం ఎపిటి అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీ అప్లికేషన్స్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించడానికి తపాల శాఖ గర్వపడుతుందన్నారు. ఈపరివర్తనలో భాగంగా ఈనెల 8వ తేదీన కర్నూల్ హెడ్ ఆఫీస్ పరిధిలోని 242 పోస్ట్ ఆఫీస్ లో అప్డేట్ చేసిన విధానాన్ని అమలు చేయనున్నామన్నారు. డేటా మైగ్రేషన్ సిస్టం ధ్రువీకరణ లు , కాన్ఫిగరేషన్ ప్రక్రియలను సులభతరం చేయటానికి కొత్త సిస్టం సజావుగా , సమర్థవంతంగా లైవ్‌లోకి వెళుతుందని నిర్ధారించడానికి సేవల ఈనెల 7న ఈ తాత్కాలిక నిలిపివేత అవసరమైందన్నారు. మెరుగైన వినియోగదారుల అనుభవం వేగవంతమైన సర్వీసు , మరి కస్టమర్లకు ఫ్రెండ్లీ ఇంటర్నెట్‌ను అందించడానికి ఎపిటి అనువర్తనం రూపొందించామన్నారు. స్మార్ట్ సమర్థవంతమైన మరి భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న పోస్టల్ కార్యకలాపాలను అందించడానికి మా అచంచల నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. మా విలువైన కస్టమర్లు దయచేసి వారి సందర్శనాలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని , ఈ స్వల్ప అంతరాయం సమయంలో మాతో కలిసి ఉండాలని అభ్యర్థించారు. ప్రజలకు కలగబోయే ఏదైనా అసౌకర్యానికి మేము తీవ్రంగా చింతిస్తున్నామని,ప్రతి పౌరుడికి మెరుగైన వేగవంతమైన , మరింత డిజిటల్ సాధికారత సేవలను అందించడానికి ఈ చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు.



అల్లూరి స్ఫూర్తితో ప్రజలకు సేవ

- జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టర్

పోరాట యోధులు, స్వాతంత్ర సమరయోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రజలకు సేవలు చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య అధికారులుకు, ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు , గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలలో ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్‌బి.నవ్య మాట్లాడారు. అల్లూరి సీతారామరాజుకు స్ఫూర్తితో మనం దేశభక్తిని మరింత పెంచుకోవడం , దేశ ప్రజలకు సేవ చేయడం మన కర్తవ్యమని అన్నారు. ప్రభుత్వ సేవలో మనఉన్నాయని ఆ మహానుభావుడి స్ఫూర్తితో మనం ప్రజలకు మరింత సేవలు చేయాలని అధికారులను కోరారు. గిరిజన సంఘం నాయకులు గిరిజనుల పట్ల జరుగుతున్న అసమానతలను తెలిపారు. వాటిని దృష్టిలో పెట్టుకొని సరిచేసే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీలకు చెందిన సమస్యలను వెరిఫై చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మన జిల్లాలో ఉన్న ట్రైబల్ గ్రామాలకు మౌలిక వసతులు ,కావలసిన తాగు నీరు ,రోడ్లు ,కరెంటు తదితర సమస్యలను జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా చేస్తున్నామని, ఇంకా మిగిలిపోయినవి ఏవైనా ఉంటే వాటిని కూడా జిల్లా అడ్మినిస్ట్రేషన్ అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చి పూర్తి చేస్తుందని అన్నారు. సెట్కూరు సిఇఒ వేణుగోపాల్ మాట్లాడుతూ... తెలుగువీర లేవరా దీక్షబోని సాగర అంటూ తెలుగుజాతిని చైతన్య పరిచిన అల్లూరి సీతారామరాజు కు ఘనంగా నివాళులు అర్పించుకుంటున్నామని, ఆయన స్ఫూర్తితో ప్రజలకు సేవలు చేస్తామని అన్నారు. ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ కెజిబివిలో సీట్లు పెంచి గిరిజనులకు తప్పక ప్రవేశాలు కల్పించాలన్నారు. అన్యాయం జరిగిన గిరిజనులకు రావలసిన ఇంటి స్థలాలు, ఇండ్లు, కాంపెన్సేషన్ లు మొదలగు బెనిఫిట్స్ అన్ని వెంటనే ఇప్పించే చర్యలు తీసుకోవాలని, ప్రతి మూడవ శనివారం ఎస్సీ /ఎస్టీ గ్రీవెన్స్ కు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సమావేశానికి డిఆర్ఒ వెంకటనారాయణమ్మ , ఇన్చార్జి ట్రైబల్ ఆఫీసర్ (ఎస్‌డిసి) కొండయ్య, కలెక్టరేట్ ఎఒ శివ రాముడు, టూరిజం అధికారి విజయ, సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు, తాహశీల్దార్ రమేష్, కలెక్టరేట్ సూపరిన్‌టెన్‌డెంట్లు గోవింద్ సింగ్, వెంకటేశ్వర్లు, శ్రీనాథ్, ఇంద్రాణి, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు ఎరుకల రాజు, కుశలన్న, హరి ,ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రామరాజు, చంద్రప్ప, వెంకటేష్, లంబాడ సంఘం నాయకులు యోగేష్ నాయక్, శంకర్ నాయక్, కైలాష్ నాయక్ లు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, తదితరులు

అల్లూరికి అడిషనల్ ఎస్‌పి నివాళి

కర్నూలు క్రైమ్: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ హుస్సేన్ పీరా పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎఆర్ అడిషనల్ ఎస్‌పి కృష్ణమోహన్, ఎఆర్ డిఎస్‌పి భాస్కర్‌రావు, కమాండ్ కంట్రోల్ సిఐ శివశంకర్, ఆర్ఐలు జావేద్, నారాయణ, సోమశేఖర్ నాయక్ , ఆర్ఎస్ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఎఆర్ పోలీసులు ఉన్నారు.

అల్లూరి పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం

నగరపాలక కమిషనర్ రవీంద్ర బాబు

కర్నూలు కార్పొరేషన్ : దేశ స్వాతంత్ర్య పోరాటంలో మన్యం వీరుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పాత్ర ఎంతో కీలకమైందని ఆయన పోరాటస్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. నగరపాలక కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.



అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ, అధికారులు



సూర్యావతికి నివాళి అర్పిస్తున్న పి.నిర్మల, ఎన్.అలివేలు, పిఎస్.సుజాత, తదితరులు

మానికొండ సూర్యావతి ఆశయసాధనకు కృషి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మానికొండ సూర్యవతి వర్ధంతిని నగరంలోని పలు చోట్ల ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీనగర్ లో సుజాత అధ్యక్షతన, ముజాఫర్‌నగర్‌లో లక్ష్మీ అధ్యక్షతన, జోహరాపురంలో వేణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల , ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, అలివేలు మాట్లాడుతూ మహిళా సంఘం ఏర్పాటులో ప్రధాన బాధ్యతలు తీసుకొని సంఘనిర్మాణానికి సమర్ధవంతంగా కషి చేసిన మహనీయురాలు మానికొండ సూర్యవతి అని అన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తన పోరాట స్ఫూర్తిని నేటితరం మహిళలు గుర్తు చేసుకోవాలన్నారు. మానికొండ సూర్యావతి స్ఫూర్తితో నేడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఐద్వా మహిళా సంఘంతో కలిసి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు సావిత్రి, విజయలక్ష్మి, రాధా ,అమీనా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

- కెడిసిసిబి ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

ప్రజాశక్తి-కోడుమూరు రూరల్

అభివృద్ధి-సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కెడిసిసిబి ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు మూడో రోజు శుక్రవారం కోడుమూరు పట్టణంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో కెడిసిసిబి ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కోడుమూరు పట్టణ అధ్యక్షుడు గంగాధర్ డోర్ టు తిరిగి ప్రచారం చేశారు. ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి లబ్ధిదారులతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ రూ. 4000 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని ఆయన తెలిపారు. సూపర్ సెక్స్ హామీలో భాగంగా తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు బడికి పోతే అంతమందికి వచ్చిందన్నారు. గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీ ఇచ్చామన్నారు. అలాగే త్వరలో అన్నదాత సుఖీభవ పథకం కూడా లబ్ధిదారుల అకౌంట్లో జమ చేస్తారని ఆయన తెలిపారు. మండల టిడిపి నాయకులు, టిడిపి అభిమానులు, విష్ణు సేన అభిమానులు, బూత్ ఇన్చార్జులు పాల్గొన్నారు.



సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాల నేతల పిలుపు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ఈనెల 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 అమలు చేసి కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు చేయాలని అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని ప్రధాన డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల తలపెట్టిన ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా శుక్రవారం కర్నూలు నగరంలోని సలాం ఖాన్ భవన్‌లో ఉద్యోగ కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఎఐటియుసి నగర కార్యదర్శి జి.చంద్రశేఖర అధ్యక్షతన నిర్వహించారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు, మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో బిజెపి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాల ను ఎండబడుతూ ఈనెల 7న స్కూటర్ ర్యాలీలను, 9న సార్వత్రిక సమ్మెను కర్నూలు జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యోగ కార్మి కులు పాల్గొని విజయవంతం చేయాలనికోరారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు ఎం. బత్కన్న, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి సురేష్ నాయక్, ఐయుటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగన్న, హాజరై ప్రసంగించారు. ఎల్ఐసి యూనియన్ నాయకులు సునీయ కుమార్, రమేష్, ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు రాయుడు, బిఎస్ఎన్ఎల్ నాయకులు రమణ, ఎఐటియుసి నగర నాయకులు బి.వెంకటేష్, రామాంజనేయులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి ,మెడికల్ నాయకులు నూర్ బాష, భీమన్న, ఎపి ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఈశ్వర్, కృష్ణారెడ్డి, ప్రభాకర్ మహమూద్, నల్లన్న, అబ్దుల్ దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.మునెప్ప

శ్రమ దోపిడీచేస్తున్న ఎపిపిటిడి

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్.

ఎపిపిటిడి డ్రైవర్, కండక్టర్ల శ్రమను దోచుకుంటుందని, సమస్యలను పరిష్కరించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని ఎపి పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మద్దిలేటి ఎవి రెడ్డిలు ఆరోపించారు. శుక్రవారం ఎపి పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కర్నూలు ఒకటి , రెండవ డిపోల వద్ద సిబ్బంది ఎర్రబ్యాడ్జీలు ధరించి రెండు డిపోల వద్ద సిబ్బంది పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కర్నూలు1 డిపో వద్ద రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రెండవ డిపో వద్ద రీజనల్ కార్యదర్శి ఎవిరెడ్డి ,రీజియన్ జాయింట్ సెక్రటరీ కష్ణార్జున రెడ్డి మాట్లాడారు. ఆర్‌టిసి సిబ్బంది ప్రభుత్వంలో విలీనమైన తర్వాత అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయని వాటిని పరిష్కరించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారన్నారు. ఆరేళ్లుగా ప్రమోషన్లు నిలిచిపోయాయని, దాదాపు పదివేల మంది సిబ్బంది కొరతతో రాష్ట్రంలో డ్రైవర్లు,కండక్టర్లు నిత్యం డబుల్ డ్యూటీలు చేస్తున్నారన్నారు. డబుల్ డ్యూటీ అమౌంటు పెంచకుండా చాలా తక్కువగా ఇస్తూ శ్రమదోపిడి చేస్తున్నారన్నారు. డబుల్ డ్యూటీ అమౌంటు కండక్టర్లకు రూ.1100, డ్రైవర్లకు రూ.1200 చేయాలన్నారు. పాత పద్ధతిలో ఆర్టీసీ సిబ్బందికి వైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు. డ్యామేజ్ విషయంలో సిబ్బంది నుండి రికవరీ చేయుట నిలిపేయాలన్నారు. ఎలక్ట్రికల్ బస్సులు ఆర్టీసీ నే కొనుగోలు చేసి నిర్వహించాలని, టిఆర్ఎస్ సిబ్బందికి అక్రమ చార్జిషీట్లు ఇచ్చుట మానుకోవాలన్నారు. 40 డిమాండ్లతో ధర్నా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.



పోరాడి లేబర్‌కోడ్‌లను అడ్డుకుందాం

-ప్రజాశక్తి ప్రత్యేక అనుబంధం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఈనెల 9న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి .అజిబాబు కోరారు. శుక్రవారం స్థానిక కార్మిక కర్షక భవన్‌లో ప్రజాశక్తి ఆధ్వర్యంలో ప్రచురించిన సార్వత్రిక సమ్మె ప్రత్యేక అనుబంధాన్ని ఉద్యోగ , కార్మిక సంఘాల నాయకులు ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు సురేష్ కుమార్, దావీదు ,నవీన్ పాటి, హేమంత్ కుమార్ యోహాసువా ప్రజాశక్తి జనరల్ మేనేజర్ నరసింహ, ఎడిషన్ ఇంచార్జి పి.చంద్రయ్య విలేకరి మునిస్వామి, సిఐటియు నాయకులు విజయ్, సాయి బాబా, నారాయణస్వామి, ఈరన్న ,ప్రభాకర్, గోపాల్, సుధాకరప్ప ,అబ్దుల్ దేశాయ్, రాముడు ,పిఎస్ గోపాల్, మోహన్, నరసింహులు ,మహమూద్ తదితరులు పాల్గొన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను మార్పు చేస్తూ తీసుకొని వచ్చిన లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. లేబర్ కోడ్స్ అడ్డుకోవడం కార్మికుల పోరాటం వల్లే సాధ్య మవు తుందని అన్నారు. 2020 నుండి పోరాటాల వల్లనే లేబర్ కోడ్స్ అమలు కాకుండా అడ్డుకోగలిగామని తెలిపారు. ఈనెల 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కార్మికులకు నష్టదాయకమైన విధానాల్ని అడ్డుకోవాలన్నారు.



ప్రజాశక్తి ప్రత్యేక అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న ఉద్యోగ , కార్మిక సంఘాలనాయకులు



అల్లూరి సీతారామరాజుకు నివాళి అర్పిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

మన్యం వీరుడికి డివైఎఫ్ఐ ఘననివాళి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్


మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1897 జులై 4 పాండ్రంగి, మద్రాసు ప్రెసిడెన్సీలో జన్మించి 1924 మే 7 కొయ్యూరు, మద్రాసు ప్రెసిడెన్సీలో మరణించారన్నారు. 1922 నుండి 1924 మధ్య పెద్ద ఎత్తున గిరిజనులను సమీకరించి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించారని తెలిపారు. పెద్ద ఎత్తున గిరిజనులను చైతన్యం చేసి వారిని ఒక సైన్యం లాగా ఉపయోగించి చింతపల్లి, కృష్ణదేవి పేట, రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం, పాడేరు పోలీస్ స్టేషన్ల పై దాడి చేసి ఆయుధాలను ఎత్తుకెళ్లి బ్రిటిస్ సైన్యంపై పోరాటం నిర్వహించిన ఘనమైన విప్లవ వీరుడు మాన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నేషనల్ మినరల్ పాలసీ, ఐదు బడా కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపద కట్టబెడుతుందని విమర్శించారు. దీని కోసమే ఆపరేషన్ ఖగార్ పేరుతో లక్షల మంది సైన్యాన్ని ఉపయోగించి ఒరిస్సా అడవులను చుట్టుముట్టి వారు చర్చలకు వస్తామన్న వినకుండా ప్రాణాలు తీస్తున్నారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరా డాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్‌బాష, నాయకులు ఉచిరప్ప, కృష్ణ, బాలకృష్ణ, వెంకటేష్, సూరి, సంజన్న పాల్గొన్నారు.

16 న గ్రామీణ ప్రయివేట్ వైద్యుల మహా సభ

ప్రజాశక్తి-సి బెళగల్ :ఈ నెల 16న గ్రామీణ ప్రయివేటు వైద్యుల హక్కుల సాధన కోసం ఉమ్మడి జిల్లాల మహాసభ కర్నూలులో నిర్వహిస్తున్నామని ,పెద్ద ఎత్తున కదలి రావాలని మండల సంఘం నాయకులు ఎస్ఎం ఇబ్రహీం కోరారు. శుక్రవారం ఓమ్ని హాస్పిటల్ వైద్యులు కెజి గోవిందరెడ్డి సమక్షంలో సమీక్షలో పాల్గొని మీడియాలో మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు శ్రీనివాస యాదవ్ సమక్షంలో కెజి. గోవిందరెడ్డి సారథ్యంలో రాష్ట్ర సంయుక్త నాయకులు రఘునాథ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నరసింహ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని పేర్కొన్నారు. అనేక సమస్యలపై ఉద్యమంలో వినిపించాలన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

మండలంలోని హైస్కూలులో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు సన్మానం చేశారు. హెచ్ఎం నిర్మలా వసంతకుమారితో పాటు ఉపాధ్యాయులు నాగరాజు, స్వర్ణలత, అన్వర్ బాషాలు బదిలీపై వెళ్లారు. వారి స్థానంలో హెచ్ఎం గా హకీమ్ ఉపాధ్యాయులు రమేష్, నారాయణ, తస్లీమ్, రవిలు ఇక్కడికి బదిలీపై రావడం స్వాగతం పలికారు. ఇందులో భాగంగా ఘనంగా సన్మానించారు.


స్కానర్ ప్లకార్డులను చూపుతున్న ఎమ్మెల్యే విరుపాక్షి

వైసిపిలోనే ప్రజలకు లబ్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - హాలహర్వి

వైసిపి హయాంలోనే ప్రజలకు లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే బి.విరుపాక్షి తెలిపారు. శుక్రవారం హాలహర్వి చత్రగుడి ఆంజనేయస్వామి దేవస్థానం కల్యాణం మండపంలో ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో 'బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలతో పదవిలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి ఆడపడుచుకు నెలకు రూ.1,500 అందిస్తానని మోసం చేశారని తెలిపారు. అన్నదాత సుఖీభవ ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మేనిఫెస్టోలో పెట్టిన ఏ పథకాన్ని అమలు చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు గట్టి గుణపాఠం చెప్పాలని చెప్పారు. మండల కన్వీనర్ రామిరెడ్డి, వైస్ ఎంపిపి నాగేష్, జనార్ధన్ నాయుడు, యూత్ లీడర్ గంగాధర్ పాల్గొన్నారు.

పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు : సర్పంచి

ప్రజాశక్తి - ఆస్పరి


ఎమ్మెల్యే విరుపాక్షిని సన్మానిస్తున్న వెంకటేష్

వైసిపిలో కష్టపడి పనిచేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని బిణిగేరి సర్పంచి వెంకటేష్ తెలిపారు. వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా తనను ఎన్నుకోవడం పట్ల శుక్రవారం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నుకోవడంతో ఎమ్మెల్యే విరుపాక్షికి, వైసిపికి ఎప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. పదవి కట్టబెట్టినందుకు చిప్పగిరిలోని ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి శాలువా, పూలమాలతో సన్మానించామన్నారు. వైసిపి నాయకులు తాయన్న, వెంకటేష్, సూరి, నల్లారెడ్డి, అలీ బాష, అంజినయ్య, రామాంజిని, వీరేష్, రాందాసు పాల్గొన్నారు.

పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

- టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి


చెక్కులను అంద జేస్తున్న రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

ముఖ్యమంత్రి సహా య నిధి పేదలకు వరంలాంటిదని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని మాధవరం గ్రామంలో ఆయన స్వగృహంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2,87,409 చెక్కులను లబ్ధిదారులకు మంచాల వ్యవసాయ పరపతి సంఘం ఛైర్మన్ ఎస్.రామకృష్ణారెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీలకతీతంగా కేవలం అర్హతే ఆధారంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు, నాయకులు సతీష్ నాయుడు, ఎల్ఎల్‌సి ఛైర్మన్ టిప్పు సుల్తాన్, తెలుగు రైతు జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, చంద్ర, పట్టణ ఇన్‌ఛార్జీ వరదరాజులు, కంసాలి నరసింహ, ఆర్‌కె.రాఘవేంద్ర, శివ పాల్గొన్నారు.

ఎంఇఒకు సన్మానం

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని ఎంఇఒ-1గా ఉద్యోగోన్నతి పొంది బాధ్యతలు చేపట్టిన ఎ.భూపాల్ రెడ్డిని సమగ్రశిక్ష పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్స్ ఆర్ట్, క్రాఫ్ట్ వర్క్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ (588/2013) నాయకులు పూలమాల, శాలువా వేసి శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.కీరా మాట్లాడారు. ఎ.భూపాల్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఎంఇఒ-1గా ఉద్యోగోన్నతి పొందడం సంతోషంగా ఉందని తెలిపారు. క్రీడలకు, క్రీడాకారులకు మంచిరోజులొచ్చాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు వరప్రసాద్, సత్యనారాయణ, ఉపాధ్యక్షులు విజయ్ మోహన్, సుధారాణి, నాయకులు రామకృష్ణ, జగన్నాథ్, ఇందిర, శ్యామల పాల్గొన్నారు.


సన్మానిస్తున్న సిబ్బంది

అడుగు బయట పెడితే బురదే..!

- డ్రెయినేజీ లేక ఇళ్లలో నుంచి వచ్చిన నీరంతా రహదారిలోనే నిల్వ
- దుర్వాసనకు ఇంటి నుంచి బయటకు రాలేకపోతున్నాం - ఏరూరు ప్రజలు, మహిళల వేదన

ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రామంలో ఇంటి నుంచి అడుగు బయట పెడితే బురద నీరే.. డ్రెయినేజీ లేక ఇళ్లలో నుంచి వచ్చిన నీరంతా రహదారిలోనే నిల్వ ఉంటోంది. దుర్వాసనకు ఇంటి నుంచి బయటకు రాలేకపోతున్నామని మహిళలు, ప్రజలు వాపోతున్నారు. పరిసరాలు బాగుండాలి.. గ్రామాల్లో అభివృద్ధి బాగుండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్ల నిధులు వెచ్చిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రూపురేఖలు కూడా మారడం లేదు.. కనీసం నిత్యం తిరిగే రహదారులు కూడా చాలా అధ్వానంగా తయారయి బురద నీటిలోనే నడవాల్సి వస్తోందని ప్రజలు, మహిళలు వాపోతున్నారు.

మండలంలోని ఏరూరు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లే ప్రధాన రహదారిలో నిత్యం మహిళలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తిరుగుతుంటారు. ఈ రహదారిని బాగు చేద్దామని ఏ అధికారికి కూడా ఆలోచన రాలేదు. కనీసం ఈ రహదారిలో నిల్వ ఉన్న నీటిని శుభ్రం చేసే వారే లేదు. ఒంగ్రు, బురదతో కప్పిపోయిన పెద్ద కాలువ దుర్భరంగా మారిపోయిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీళ్లన్నీ నిల్వ ఉన్న నేపథ్యంలో పందులు దొర్లుతుండడంతో దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెంది అంటువ్యాధులు సోకుతున్నా ఏ అధికారి కూడా పట్టించుకున్న పాపాన పోలేదని మహిళలు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చూస్తున్నా రహదారుల గురించి పట్టించుకోవడం లేదు. ఈ రహదారులకు మోక్షమెప్పుడు వస్తుందో.. మా ఆవేదన ఎప్పుడు తీరుతుందోనని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ మురుగునీటిలోనే రోజూ ద్విచక్ర వాహనాలు వేసుకుని రావాల్సి ఉంది. గతంలో ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి ఇద్దరు ఉపాధ్యాయులు మురుగునీటిలో పడిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ రహదారికి డ్రెయినేజీ నిర్మించి సమస్యను పరిష్కరించాలని మహిళలు, ప్రజలు కోరుతున్నారు.


దుర్వాసన వెదజల్లుతున్న ఏరూరు రహదారులు

బయటకు రాలేకపోతున్నాం

- ఓబులేసు, ఏరూరు గ్రామం



ఇంట్లో నుంచి బయటకు రాలేకపోతున్నాం. కనీసం బయటకొచ్చి మా రచ్చకట్ట మీద కూర్చోవడమంటే దోమలతో కుట్టించుకొని అంటువ్యాధులు తెచ్చుకోవడమే అవుతుంది. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా సమస్యను పరిష్కరించడం లేదు.

ప్రబలుతున్న అంటువ్యాధులు

- వరలక్ష్మి, ఏరూరు గ్రామం



ఈ రహదారికి ఇరువైపులా ఉన్న కుటుంబాలన్నీ ఈ దుర్వాసన భరించలేక ఆవేదన చెందుతున్నారు. బయటకొస్తే దోమలతో కుట్టించుకోవడమే. పొలాలకు వెళితే అక్కడైనా మనశ్శాంతిగా ఉంటుందేమో గాని ఇంటికి వస్తే ఈ దుర్వాసనతో ఇంటిలోనే ఉండలేకపోతున్నాం. అధికారులు వెంటనే రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ నిర్మించి ఈ దుర్వాసన లేకుండా చూడాలి.

ప్రతిపాదనలు పంపించాం

- పంచాయతీ కార్యదర్శి నరేంద్ర



ఆ కాలనీ అంతా మురుగునీరు దుర్వాసన ఉండడం వాస్తవమే. నిధులు లేక అలాగే ఉండిపోయింది. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు ఆ రహదారి సమస్యపై ప్రతిపాదన కూడా పంపించాం. నిధులు వస్తే వెంటనే ఆ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తాం.


సేవలు చేస్తున్న సర్పంచి

మానవత్వం చాటిన సర్పంచి

ప్రజాశక్తి - మంత్రాలయం

రెండు బైక్‌లు ఢీకొని గాయపడిన వారికి సర్పంచి టి.భీమయ్య సేవలు చేసి, ఆస్పత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. నందవరం మండలం హాలహర్వి గ్రామ సమీపంలో టోల్ ప్లాజా వద్ద శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని గాయాలతో రోడ్డుపై పడ్డారు. ఎమ్మిగనూరు నుంచి మంత్రాలయం వైపు వస్తున్న ద్విచక్ర వాహన దారుడు.. సూగూరు నుంచి ఎమ్మిగనూరు వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ధర్మపురం బస్టాండ్ వద్ద ఢీకొని, ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. ఎమ్మిగనూరు నుంచి మంత్రాలయం వైపు ఇన్నోవా వాహనంలో వస్తున్న మంత్రాలయం సర్పంచి భీమయ్య కళ్లెదుటే ప్రమాదం జరగడంతో వాహనాన్ని పక్కకు నిలిపి గాయపడిన వారికి స్థానికుల సహకారంతో మంచి నీళ్లు ఇచ్చి, ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. క్షతగాత్రులను 167వ జాతీయ రహదారి అంబులెన్స్‌లో ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పరిశుభ్రతపై అవగాహన అవసరం

- మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పరిశుభ్రత పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సోమప్ప సర్కిల్, ట్యాంక్ బండ్ రోడ్, కమిటీ రోడ్, గంజహళ్లి రోడ్, కర్నూలు బైపాస్ రోడ్డు ఏరియా, హాస్పిటల్ రోడ్డు ఏరియాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు.

పేద క్రీడాకారునికి చేయూత

- వ్యాపార వేత్త పరమేష్ సాయం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

జాతీయస్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారుడు ఈశ్వర్‌కు పేదరికం అడ్డుగా మారడంతో వ్యాపార వేత్త పరమేష్ తనవంతు సహాయం అందించి అండగా నిలిచారు. శుక్రవారం పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఫుట్‌బాల్ కిట్, ట్రావెల్ బాక్స్, బట్టలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన కుమారుడు రవితేజ రోడ్డు ప్రమాదంలో మరణించాడని, అప్పటి నుంచి ప్రతేడాది తన కుమారుని జయంతి, వర్ధంతి నాడు ఏదో ఒక సేవా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. మూడో వర్ధంతి సందర్భంగా ఈశ్వర్‌కు పేద విద్యార్థి అని తెలుసుకొని తన వంతుగా సహాయం అందించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్నీ సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. న్యాయవాది రామకృష్ణ నాయుడు, సరతాజ్ నవాజ్, వంశీకృష్ణ, సుభాన్, రాము, వంశీ, మల్లి పాల్గొన్నారు.


పేద క్రీడాకారుడు ఈశ్వర్‌ను ఆదుకుంటున్న వ్యాపారవేత్త పరమేష్


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పెద్ద లింగన్న

బాలనాగిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటా : పెద్ద లింగన్న

ప్రజాశక్తి - కౌతాళం

మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటానని వైసిపి జిల్లా రైతు విభాగం సభ్యులుగా ఎన్నికైన ఉప్పరహాళ్ పెద్ద లింగన్న తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. వైసిపి జిల్లా కార్యదర్శి ఏకం రెడ్డి, చిన్న మహాదేవ, భీమన్న గౌడ్, విజయ్ కుమార్, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

'కులం' పేరుతో వ్యాఖ్యలు తగదు

- చంద్రబాబుపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కౌతాళం

గుంటూరు జిల్లా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిలీ సింగయ్య ఎస్సీ మాదిగ కులం వ్యక్తి అని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై కేసు నమోదు చేయాలని పోలీసు స్టేషన్‌లో వైసిపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు అవతారం, తాలూకా కార్యదర్శి జైపాల్ శుక్రవారం సిఐ అశోక్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గుంటూరు జిల్లా ఏటుకూరు గ్రామ సమీపంలో గత జూన్ 18న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన సింగయ్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో 'సుపరిపాలన తొలి అడుగు'లో భాగంగా కుల ప్రతిపాదికన తక్కువ చేసి మాట్లాడడం తగదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మృతుని గురించి మాట్లాడుతూ... కుక్క మాదిరిగా తీసి పక్కన పడేసి వెళ్లిపోయారనే పదాలను వాడారని తెలిపారు. సామాజిక వర్గాన్ని కించపరిచేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్ఎస్‌కెకు చేరిన యూరియా

ప్రజాశక్తి- గోనెగండ్ల


రైతు సేవా కేంద్రంలో దింపుతున్న యూరియా బస్తాలు

గోనెగండ్ల రైతు సేవా కేంద్రానికి యూరియా చేరింది. శుక్రవారం ప్రజాశక్తి దినపత్రికలో 'ఎరువుల కోసం రైతుల పాట్లు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. కథనానికి అధికారులు వెంటనే స్పందించారు. వ్యవసాయ శాఖ ఎమ్మిగనూరు ఎడిఎ మహ్మద్ ఖాద్రీ, గోనెగండ్ల ఎఒ హేమలత తగిన చర్యలు చేపట్టి సాయంత్రంలోపు గోనెగండ్లలోని రైతు సేవా కేంద్రానికి 10 టన్నుల యూరియా బస్తాలను అందుబాటులోకి తెచ్చారు. అవసరమైన రైతులకు సిబ్బంది ద్వారా పంపిణీ చేపట్టారు. మరో 10.5 టన్నుల ఇండెంట్ పంపినట్లు తెలిపారు. యూరియా అవసరమైన రైతులు తహశీల్దార్ కార్యాలయ సమీపంలోని రైతు సేవా కేంద్రంలో సంప్రదిస్తే పాసు పుస్తకానికి రెండు నుంచి మూడు బస్తాల చొప్పున బస్తా రూ.270లకు అందించనున్నట్లు తెలిపారు.

నాటుసారాను అరికడదాం : సిఐ

ప్రజాశక్తి - ఆదోని

ప్రజారోగ్యానికి హానికరమైన నాటుసారాను నివారించాలంటే ప్రజల సహకారం అవసరమని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ సైదుల్ తెలిపారు. నవోదయం 2.0లో భాగంగా శుక్రవారం రణమండల కొండల్లో నాటుసారా తయారీ కేంద్రాలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. సారా తయారీకి వాడే 270 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసి, 12 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆదోని వాల్మీకి నగర్‌కు చెందిన బోయ కార్తికేయపై కేసు నమోదు చేశామన్నారు.

ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలపై దృష్టి పెట్టాలి

- ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీనాథ్ రాయల్

ప్రజాశక్తి - ఆదోని

విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత సీట్లు ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా ఫీజు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలపై దృష్టి సారించాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీనాథ్ రాయల్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సాయినాథ్ తెలిపారు. శుక్రవారం ఆదోనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలో ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద విద్యార్థులకు సీట్లు కేటాయించకుండా ప్రభుత్వంపైనే ఆధిపత్యం చెలాయిస్తున్నారని విమర్శించారు. విద్యాహక్కు చట్టం కింద 25 శాతం రిజర్వేషన్ ప్రకారం సీట్లు ఇస్తున్నారా లేదా అని ప్రయివేట్ పాఠశాలల దగ్గర నుంచి అధికారులు నివేదిక తీసుకోవాలన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, బస్సు, ప్రత్యేక ఫీజు పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిపారు. 30 నుంచి 40 మందిని ఒకే తరగతి గదిలో కూర్చోబెడుతూ విద్యార్థులకు ఆహ్లాదం లేకుండా ఇబ్బంది కలిగిస్తున్నారని విమర్శించారు. అధికారులు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.


మాట్లాడుతున్న నాయకులు

వాటా కోసం వాగ్వాదం

ప్రజాశక్తి - ఆదోని

ప్రభుత్వ కార్యాలయాల్లో కొందరు ఉద్యోగులు కాసుల కోసం కక్కుర్తి పడుతున్నారు. వేలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్నా సక్రమంగా విధులు నిర్వర్తించకుండా ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తూ ప్రజల్లో చులకన అవుతున్నారు.

ఉద్యోగి వాగ్వాదం : ఆర్‌టిఒ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారి తనకు రావాల్సిన మామూలు కోసం ఏజెంట్ కార్యాలయానికి వచ్చి గొడవకు దిగారు. తన వాటా తనకు ఇచ్చేదాకా ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ గత రాత్రి వాదనకు దిగి రోడ్డుపై రచ్చ చేశారు. పట్టణంలోని పాత వంతెన కింద ఆర్‌టిఎ ఏజెంట్ మస్తాన్ కార్యాలయంలో గత నెల 30న ఓ లావాదేవి జరిగింది. ఆ విషయమై తనకు మామూలు రావాలంటూ ఆర్‌టిఒ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి ఏజెంట్‌తో గొడవకు దిగారు. ఏజెంట్ బదిలిస్తూ... ఇంతకుముందే ఫలానా వ్యక్తి మామూలు ఇచ్చాడు కదా అన్నాడు. కోపోద్రిక్తుడైన ఆ అధికారి అలాంటిదేమీ లేదు.. ఏజెంట్లుగా మీరు ఇవ్వాల్సింది.. ఇవ్వాలి అంటూ ఏజెంట్ కార్యాలయంలో రచ్చ రచ్చ చేశారు. ఇక వారికి, వారి మధ్యన ఏజెంట్ అంతా కలుగజేసుకుని సుమారు అరగంటపై తీవ్ర గొడవ అయ్యింది. ఆర్‌టిఒ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వ్యక్తి అక్కడి నుంచి జారుకున్నట్లు తెలిసింది. మరి ఈ మామూలు కోసం జరిగిన ఈ ఘటన పట్ల ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

మాజీ సిఎం రోశయ్య ఆదర్శప్రాయులు

- ఆవోపా, వామ్

ప్రజాశక్తి - ఆదోని

మాజీ సిఎం కొణిజేటి రోశయ్య సేవలు ఆదర్శప్రాయమని పలువురు కొనియాడారు. శుక్రవారం పట్టణ ఆవోపా, వామ్ ఆధ్వర్యంలో రోశయ్య జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్త మాట్లాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలు అందించారని తెలిపారు. ఆర్థిక మంత్రిగా 16 సార్లు వార్షిక ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యకు మాత్రమే దక్కుతుందని చెప్పారు. ఆవోపా, వామ్ కార్యదర్శి ఎస్.రఘు, కోశాధికారి వై.వెంకటేశ్వర్లు, సభ్యులు వెంకటేష్ బాబు, పి.రఘు, మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు వంకదారు మమతశ్రీ, శ్రీదేవి, సంతోషి, ప్రసన్న, రాధిక ఉన్నారు.

'స్థానిక సంస్థల'ను బహుమతిగా ఇద్దాం

- నాయకులు, కార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తాం - ఎంపీ బస్తిపాటి నాగరాజు

ప్రజాశక్తి- దేవనకొండ

రాబోయే స్థానిక సంస్థలు, మండల పరిషత్ ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థులను గెలిపించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బహుమతిగా ఇద్దామని ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. 'సుపరిపాలన తొలి అడుగు'పై టిడిపి మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం స్థానిక ముగితాత దర్గా కమిటీ కమ్యూనిటీ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 'సుపరిపాలన తొలి అడుగు' ప్రోగ్రాం కోఆర్డినేటర్లు, రాయలసీమ ఆర్‌టిసి రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తల సమస్యలు పరిష్కరించేందుకు అధిష్టానం త్రిసభ్య కమిటీని నియమించినట్లు తెలిపారు. అందరమూ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఎవరూ అధైర్య పడకూడదని, పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. టిడిపిలో ఎవరూ ఊహించని రీతిలో పదవులు దక్కుతాయని, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ పదవి కప్పట్రాళ్ల బొజ్జమ్మకు వచ్చే వరకు ఆమెకే తెలియదని చెప్పారు. ఎంపిటిసి నుంచి కర్నూలు ఎంపీగా టికెట్ ఇచ్చి నాగరాజు గెలుపొందారని, అది ఒక్క టిడిపిలోనే సాధ్యమవుతుందని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి తెలిపారు. అనంతరం సంత మార్కెట్ వీధిలో 'సుపరిపాలన తొలి అడుగు' నిర్వహించి ప్రజా సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, నాయకులు ఈదుల దేవరబండ సుభాన్, కప్పట్రాళ్ల మల్లికార్జున, బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్, మలకన్న, వెంకటస్వామి గౌడ్, రాజా సాబ్, మాల బండ్లయ్య, వెలమకూరు సర్పంచి భాస్కర్, మాజీ సర్పంచి ఉచ్చీరప్ప, రామారావు నాయుడు, మల్లయ్య, రాజశేఖర్ గౌడ్, మల్లికార్జున గౌడ్, రాజగోపాల్ గౌడ్ పాల్గొన్నారు. **చిప్పగిరిలో** 'సుపరిపాలన తొలి అడుగు'ను మండల కన్వీనర్ లాయర్ షేక్షావలీ, మాజీ జడ్‌పిటిసి, జిల్లా ఎన్నికల కమిటీ పరిశీలకులు మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎంపీ నాగరాజు, ఆలూరు నియోజకవర్గ పరిశీలకులు పూల నాగరాజు మాట్లాడారు. నగరడోనా రిజర్వాయర్, హంద్రీనీవాకు అనుసంధానంగా ఉన్న ఏబీసీ కాలువకు ప్రత్యేక తూము పూర్తిచేసి తీరుతామని తెలిపారు. ఎంపిటిసిలు రజిని, భీమ లింగ, సర్పంచులు దేగులపాడు నీలకంఠ, కొండ పురుషోత్తం, సురేష్, మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు, నాయకులు బోగేష్ స్వామి, జనార్ధన స్వామి, మాజీ సర్పంచి భీమప్ప, హరి, మిరపకాయల చంద్ర, సతీష్, నరసింహులు, శివలింగ, పాముల సన్నప్ప, పోతురాజు, రాముడు పాల్గొన్నారు. ఎస్ఐ ఎపి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. **నందవరం** గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి పర్యటించారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' చేపట్టారు. ముందుగా కెజిబివిని సందర్శించి పాఠశాల నూతన భవన నిర్మాణానికి శిలాఫలకం ప్రారంభించారు. పాఠశాల నూతన భవనాలు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.2.55 కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించిందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు మురుగుదొడ్ల సదుపాయం కూడా సరిగా లేదని, నిలిచిపోయిన అదనపు తరగతుల భవనాలను త్వరగా పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని విద్యార్థులు తెలపగా అక్కడ బోర్లను వేయించి నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో నూతనంగా చేపట్టిన సిసి రోడ్లు, వెలుగు కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కెజిబివి ప్రిన్సిపల్ శైలజ, విద్యాధికారులు రఘునాథ్, రామాంజనేయులు, ఎంపిడిఒ పుల్లయ్య, ఎపిఎం రాఘవేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు గౌడ్, పుష్పావతి, మండల అధ్యక్షులు ఖాసీంవలీ, ధర్మపురం గోపాల్, మైనార్టీ నాయకులు గిర్నీ ఈసా, చిన్న రాముడు, తిమ్మరాజు, దేవల్ల లచ్చన్న, వడ్డే గోపాల్, రామకృష్ణారెడ్డి, గ్రామ అధ్యక్షులు భీమన్న, రహిమాన్ బాష, రఫీక్ పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** నియోజకవర్గం సలకలకొండ, అలసందగుత్తి, బసరుకోడు గ్రామాల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు, మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మదిరె భాస్కర్ రెడ్డి, కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' చేపట్టారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రతాపరెడ్డి, శ్రీనివాసులు, రామకృష్ణ, బుద్ధారెడ్డి, ఎల్ఎల్‌సి అధ్యక్షులు రామస్వామి, ఉమ్మి సలీం, గోపాల్ రెడ్డి, మురళీ పాల్గొన్నారు. **కౌతాళంలో** టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహ ఉరుకుంద ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్లు, టిడిపి సీనియర్ నాయకులు చెన్న బసప్ప, శివ మోహన్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. టిడిపి జిల్లా కార్యనిర్వహణాధికారి కోట్రేష్ గౌడ్, జుమ్మలదిన్నె సర్పంచి రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు నీలకంఠ రెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, కుంటనహాల్ దొడ్డన్న గౌడ్, మైనారిటీ జిల్లా కార్యదర్శి అబ్దుల్ రెహ్మాన్, బీసీ సాధికారిక సభ్యులు సిద్ధు, సోమన్న చౌదరి, బూత్ ఇన్‌ఛార్జీ చిరంజీవి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజాబాబు, ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు, ఉపాధ్యక్షులు మంజునాథ, శివప్ప గౌడ్, ఈరప్ప, నరసింహులు, బావిగడ్డ వెంకటేష్, శ్రీనివాస్, రవి, ఉమేష్ గౌడ్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరులో** సుపరిపాలనలో తొలిఅడుగు నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు కెటి.వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జీ సోగనూరు రాఘవేంద్రలు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పార్లపల్లె గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.


దేవనకొండలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు


నందవరంలో శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ


చిప్పగిరిలో మాట్లాడుతున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు


ఆదోనిలో మాట్లాడుతున్న నాయకులు


కౌతాళంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు


ఎమ్మిగనూరులో కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు : డీఎస్పీ

- ఆర్బిట్ ల్యాబ్‌లో 20 రోజుల పాటు హెల్త్ క్యాంపు

ప్రజాశక్తి - ఆదోని


మాట్లాడుతున్న డాక్టర్ మధుసూదన్


శాంతిభద్రతల్లో కీలకంగా వ్యవహరిస్తున్న పోలీసులు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ చేయించుకోవాలని ఆదోని డీఎస్పీ హేమలత తెలిపారు. పోలీసులకు ఆదోని ఆర్బిట్ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌లో ఉచిత హెల్త్ చెకప్ క్యాంపును శుక్రవారం డీఎస్పీ హేమలత, ఆర్బిట్ డాక్టర్లు మధుసూదన్, కెఎస్.వినయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడారు. పోలీసులు, హోమ్ గార్డులు వృత్తిరీత్యా తీవ్ర ఒత్తిళ్లకు గువుతున్నారని గుర్తించి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య పరీక్షలు నిర్వహించి, రిపోర్టు ఇస్తామన్నారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వ్యాధి తీవ్రత అధికం కాకుండా చికిత్స పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. 20 రోజుల పాటు నిర్వహించే వైద్య పరీక్షల్లో డయాబెటిక్ ప్రొఫైల్, కిడ్స్, లిపిడ్, లివర్, గుండె సంబంధిత పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. డివిజన్‌లో ఎన్ఎబిఎల్ గుర్తింపు పొందిన ఆర్బిట్ సెంటర్‌లో ఈ వైద్య పరీక్షలు నిర్వహించేందుకు అవకాశం రావడం హర్షనీయమన్నారు. ఆదోని సబ్ డివిజన్‌లో 1,200 మంది పోలీసు సిబ్బంది ఉన్నారని, మొదటి రోజు 94 మందికి హెల్త్ చెకప్ చేశామని తెలిపారు. ఆర్బిట్ డయాగ్నోస్టిక్ సెంటర్ మేనేజర్ సుధాకర్ ఉన్నారు.


పోలీసులకు వైద్య పరీక్షలు

పెద్ద పీర్లకు వెండి తొట్లి సమర్పణ

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరిలో కొలువుదీరిన పెద్ద సరిగెత్తు సందర్భంగా పెద్ద పీర్లకు రూ.1.10 లక్షల విలువ చేసే కిలో వెండి తొట్లిని వైసిపి తాలూకా యువత వింగ్ అధ్యక్షులు అశోక్ కుమార్, రాజశేఖర్, దబ్బల నరసప్పలు కుటుంబ సమేతంగా వెళ్లి శుక్రవారం సమర్పించారు. గ్రామాల్లో పీర్ల పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని, సరిగెత్తు సందర్భంగా గ్రామంలో ఎలాంటి గొడవలూ లేకుండా అన్నదమ్ముల్లా కలిసి 'సావుసోన్' ఆడాలని యువతకు సూచించారు.


వెండి తొట్లి సమర్పిస్తున్న అశోక్ కుమార్

భక్తులతో కిటకిటలాడిన పీర్లు చావిడి

మండలంలోని ఆస్పరి, శంకరబండ గ్రామాల్లో పీర్ల పండగ సందర్భంగా పెద్ద పీర్ల సరిగెత్తు నేపథ్యంలో పీర్ల చావిడిలు భక్తులతో కిటకిలాడాయి.

ప్రధానోపాధ్యాయునికి సన్మానం

ప్రజాశక్తి - గోనెగండ్ల



మండలంలోని చిన్నమరివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్భాగమైన ఎంపిపి పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా వచ్చిన ఆరెకటిక నాగేశ్వరరావును ప్రధానోపాధ్యాయులు స్వర్ణలత ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయులు స్వాగతం పలికి సన్మానించారు. ఉద్యోగోన్నతిపై వచ్చిన సన్మాన గ్రహీత నాగేశ్వరరావు మాట్లాడుతూ... పిఎస్ హెచ్ఎంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పూర్వ ప్రధానోపాధ్యాయులు షఫీవుల్లా, ఉపాధ్యాయులు మన్సూర్, విజయకుమార్, కృష్ణ, గోవిందు, మునెప్ప పాల్గొన్నారు.